క్లుప్తంగా

బాబోయ్ ఎండ

● జాతీయ రహదారి నిర్మానుష్యం



ఖానాపురం : బాబోయ్ ఎండ.. అంటూ మండల ప్రజలు఼ తారెత్తుతున్నారు. ఎండ తీవ్రత నేపథ్యంలో మండల కేంద్రంలోని జాతీయ రహదారి సోమవారం మధ్యాహ్నం నిర్మానుష్యంగా మారింది. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే జాతీయ రహదారి బోసిపోయింది. అడపదడపా రోడ్డుపైకి జనం వస్తున్నారు. ప్రజలు తలకు టోపీ, చేతిలో గొడుగు లేనిదే బయటకు రాలేని పరిస్థితి నెలకొంది.

సన్మానం



ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్‌కు చెందిన తక్కళ్లపల్లి రవీందర్‌రావును కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా ఎంపిక చేసిన నేపథ్యంలో అశోక్‌నగర్, అయోధ్యనగర్ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం అయోధ్యనగర్‌లో సన్మానించారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడారు. పార్టీలో కష్టపడి పని చేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బలరాంనాయక్ గెలుపు కోసం కార్యకర్తలు పాటుపడాలని సూచించారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధిని వివరించాలని తెలిపారు. అనంతరం పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమాల్లో సొసైటీ డైరెక్టర్ అచ్యుతం, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

స్వతంత్ర అభ్యర్థి ప్రచారం



గీసుకొండ : మండలంలోని ధర్మారం, పోతరాజుపల్లి గ్రామాల్లో వరంగల్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు గనిపాక ప్రదీప్ సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తనకు ఎన్నికల సంఘం కేటాయించిన చెరుకు రైతు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఎంపీ సీట్ల కేటాయింపులో అన్యాయం చేసినందుకే తాను పోటీ చేస్తున్నట్టు తెలిపారు.

'ఉపాధి' కూలీలకు టవల్స్ పంపిణీ



దుగ్గొండి : ఎండల తీవ్రత నేపథ్యంలో మండలంలోని నాచినపల్లి మాజీ సర్పంచ్ మమత భర్త రాజు ఉపాధి హామీ పథకం పని చేస్తున్న సుమారు 400 మంది కూలీలకు సోమవారం సొంత ఖర్చుతో కొనుగోలు చేసిన టవల్స్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎండల పట్ల కూలీలు జాగ్రత్తగా ఉండాలన్నారు. వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ జయ తదితరులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

ఖానాపురం : మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం తలపెట్టిన మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేశారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం కావాల్సి ఉండగా అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కాకపోవడంతో వాయిదా వేస్తున్నట్టు ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు ప్రకటించారు.

ఎంపీటీసీలు హాజరైనా..

సంగెం : ఎంపీటీసీలు హాజరైనా అధికారులు హాజరు కాకపోవడంతో మండల పరిషత్ కార్యాలయంలో తలపెట్టిన మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్టు ఎంపీపీ కళావతి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అధికారులు ఎన్నికల విధుల్లో ఉన్న నేపథ్యంలో సభకు హాజరు కాలేదని చెప్పారు.

వార్డు కౌన్సిలర్‌కు మాతృవియోగం

నర్సంపేట రూరల్ : నర్సంపేటలోని సర్వాపురం గ్రామానికి చెందిన 4వ వార్డు కౌన్సిలర్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాంబాబు తల్లి ఆగమ్మ (80) అనారోగ్యంతో సోమవారం మృతి చెందగా ఆమె మృతదేహానికి గౌడ జన హక్కుల పోరాట సమితి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేశ్ ఆగమ్మ మృతదేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు గోపగాని వెంకట్, రాష్ట్ర నాయకుడు సోల్తి సారయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడిగె మల్లేశం, కార్యదర్శి కొండి రాము, గంధసిరి సాంబరాజు, మేర్గు రమేశ్, శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సేవకుడిగా అందుబాటులో ఉంటా

● నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నెక్కొండ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి



వర్ధన్నపేట : మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగరాజు

నెక్కొండ : సమస్యల పరిష్కారంలో నాయకుడిగానే కాకుండా నిత్యం సేవకుడిగా ప్రజలకు అందుబాటులో ఉంటానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. మండలంలోని చంద్రుగొండలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ మాట ఇస్తే ఖచ్చితంగా అమలు చేస్తుందని చెప్పారు. మహబూబాబాద్ ఎంపీగా పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పోరిక బలరాంనాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామానికి చెందిన సత్తూరి కవిత, చిదురబోయిన సమయ్య, మాంకాల నర్సయ్య, నర్సింగం, ఏకాంబ్రం, బాకి చేరాలు, సారయ్య, సత్తూరి అజయ్, ఎరుకల అనిల్, పసుల అశోక్, తదితరులు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే మాధవరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ జీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీశ్‌రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండలంలోని తిమ్మరాయినిపహాడ్, చంద్రుతండాలకు చెందిన 30 కుటుంబాలు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ పాలన అందుతుందని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎటుకూరి జయరాజు, నాయకులు మంచాల సదయ్య, సిద్దన రమేశ్, తప్పెట రమేశ్, భూక్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండలంలోని పొనకల్‌కు చెందిన పలువురు యువకులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. యువత రాజకీయాల్లో చురుకుగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి కిరణ్‌రెడ్డి, నాయకులు కొత్తకొండ రవివర్మ, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రేవూరి సమక్షంలో..

సంగెం : మండలంలోని ఎల్గూర్‌రంగంపేటకు చెందిన మాజీ సర్పంచ్ ఇమ్మడి సమ్మయ్య, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ కంది కిషన్ బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సమక్షంలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మాధవరెడ్డి, నాయకులు జనగాం రమేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి

వర్ధన్నపేట : కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. వర్ధన్నపేటకు చెందిన మాజీ ఎంపీటీసీ హన్మకొండ లక్ష్మి, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ హన్మకొండ సుధాకర్ తోపాటు 50 మంది కార్యకర్తలు సీనియర్ నాయకుడు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే నాగరాజు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. వరంగల్ ఎంపీగా కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాయపురం సాంబయ్య, నరుకుడు వెంకటయ్య పాల్గొన్నారు.

నీటిని సముద్రంలోకి వదలలేదా?



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

● నర్సంపేట మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

దుగ్గొండి : కాళేశ్వరం ప్రాజెక్టులో రెండు పిల్లర్లు కుంగిన విషయాన్ని సాకుగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం 50 టీఎంసీల నిల్వ నీటిని సముద్రంలోకి వదిలింది నిజం కాదా? అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రశ్నించారు. మండలంలోని ముద్దునూరు, మహ్మదాపురం, మల్లంపల్లి, తిమ్మంపేట, రేకంపల్లి, నాచినపల్లి, పొనకల్, వెంకటాపురం, దుగ్గొండి, లక్ష్మీపురం ఎంపీటీసీల పరిధిలో సోమవారం వేర్వేరుగా నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశాల్లో సుదర్శన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలు ఎండితే ఆ నెపాన్ని బీఆర్‌ఎస్‌పైకి నెట్టాలని చూస్తోందని చెప్పారు. లక్షల కోట్లు కొల్లగొట్టారని కేసీఆర్‌ను బద్నాం చేసి ప్రజల దృష్టిలో దోషిని చేసి ఓట్లు దండుకునేందుకు కాంగ్రెస్ యత్నిస్తోందని తెలిపారు. యాసంగిలో రైతుబంధు ఇవ్వలేదు, ఇతర హామీలూ అమలు చేయడం లేదన్నారు. ఎన్నికల హామీలపై కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని కోరారు. మాలోతు కవితను మహబూబాబాద్ ఎంపీగా గెలిపించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, నాయకులు పొన్నం మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీగా బలరాంనాయక్‌ను గెలిపించాలి



ప్రచారం చేస్తున్న నాయకులు

చెన్నారావుపేట : మహబూబాబాద్ ఎంపీగా కాంగ్రెస్ తరఫున బరిలో నిలిచిన పోరిక బలరాంనాయక్‌ను గెలిపించాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేశ్ కోరారు. మండలంలోని ఉప్పరపల్లిలో సోమవారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే ప్రజలకు సంక్షేమ పాలన అందుతుందని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు వట్టె తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ అందె వెంకటేశ్వర్లు, నాయకులు బల్లూరి నరేందర్‌రెడ్డి, కాసాని రమేశ్, సుదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కడియం కావ్యకు ఓటేయండి



గీసుకొండ : వరంగల్ ఎంపీగా కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్న కడియం కావ్యను గెలిపించాలని కోరుతూ మండలంలోని మచ్చాపూర్‌లో ఆ పార్టీ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ పని చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు జక్కుల సరిత, నాయకులు బత్తిని భాస్కర్, పత్తిపాక రవీందర్, కూసూరి వీరబ్రహ్మం, మంద రమేశ్ బోడకుంట్ల మహేందర్, లక్కర్సు రవికుమార్ , రఘు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

● పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



ధర్మారంలో మాట్లాడుతున్న ధర్మారెడ్డి

గీసుకొండ : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. మండలంలోని ధర్మారం, జాన్‌పాక, కీర్తినగర్, గరీబ్‌నగర్‌ల్లో సోమవారం నిర్వహించిన ముఖ్యనాయకుల సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ మతోన్మాదంతో, రాష్ట్రంలోని కాంగ్రెస్ మోసపూరిత హామీలతో కేంద్రంలో గద్దెనెక్కేందుకు ప్రయత్నం చేస్తున్నాయని తెలిపారు. బీఆర్‌ఎస్ హయాంలోనే ప్రజలకు సుపరిపాలన అందిందని చెప్పారు. వరంగల్ ఎంపీగా బీఆర్‌ఎస్ తరఫున బరిలో నిలిచిన మారెపల్లి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. సమావేశాల్లో కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్, డివిజన్ అధ్యక్షుడు పోగుల సంజీవ, మార్కెట్ కమిటీ మాజా చైర్మన్ చింతం సదానందం, మాజీ డైరెక్టర్ గోలి రాజయ్య, నాయకులు గాదె బాబు, పిట్టల రాజు, నాగరాజు, కొండ రాధ, నాసం మల్లేశం, పోలెబోయిన ప్రభాకర్, గాడుదుల రాజు తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నాటి ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు

వర్ధన్నపేట : స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో 2003–04 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అంతా కలుసుకుని ఆటపాటలతో సందడి చేశారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాటి ఉపాధ్యాయులైన దశరథం, జనగం భిక్షపతి, వెంకట్‌రెడ్డి, సంజీవరావు, సదానందం, వెంకటేశ్వర్లులను ఆహ్వానించి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులు మాట్లాడారు. సమాజ సేవల్లో భాగస్వాములవుతామని చెప్పారు. తమ స్నేహితుల్లో కష్టసుఖాల్లో తోడుగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు అబ్దుల్ అజీం, పంజా కృష్ణ, మాగంటి రమేశ్, ధరావత్ సంతోశ్, పిన్నింటి అనిత, సముద్రాల రేణుక, రజిని, రవళి, రాధిక, సురేశ్, కుమార్, రెహానా, మోహన్, మధు, నాగరాజు, సతీశ్, చందు తదితరులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వరస్వామికి ఘనంగా పూజలు



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని దాసరిపల్లిలో మోకుదెబ్బ నాయకులు, గౌడ కులస్తులు కంఠమహేశ్వరస్వామికి సోమవారం ఘనంగా పూజలు నిర్వహించారు. వేద పండితులు ప్రత్యేక హోమాలు చేపట్టారు. మహిళలు బోనాలతో డప్పు చప్పుళ్ల నడమ ర్యాలీగా ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేశ్ గౌడ్, నాయకులు వల్లాల శేఖర్, వల్లాల నరేశ్, అనిల్, గోపగాని వెంకట్, మద్దెల సాంబయ్య, పంజాల వెంకట్, శ్రీహరి, అంకూస్, కరుణాకర్, సట్ల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

మల్లేశ్వరుడి అలంకరణలో..

చెన్నారావుపేట : చైత్య మాసం చివరి సోమవారం మాస శివరాత్రిని పురస్కరించుకుని స్థానిక సిద్దేశ్వరాలయంలోని సిద్దేశ్వరుడికి మల్లేశ్వరుడి అలంకరణలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు బీఎం.శాస్త్రి, సాయి శాస్త్రి, గణేష్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



వర్ధన్నపేట : ప్రచారం చేస్తున్న నాయకులు



ఖానాపురం : కొత్తూరులో..

వర్ధన్నపేట : వరంగల్ ఎంపీగా బీఆర్‌ఎస్ తరఫున పోటీ చేస్తున్న డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని దమ్మన్నపేటలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, నాయకుడు దుగ్యాల మాధవరావు ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పారావు, మాధవరావు మాట్లాడారు. బీఆర్‌ఎస్ హయాంలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అమలయ్యాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత పాలన సాగిస్తోందని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ పదేళ్ల పాలనలో ప్రజలకు తీరని అన్యాయం చేసిందన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లకు గుణపాఠం చెప్పేలా సుధీర్‌కుమార్‌ను భారీ మెజారిటీలో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మి నాయకులు సోమయ్య, నూనె భిక్షపతి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మహబూబాబాద్ ఎంపీగా కవితను గెలిపించాలని కోరుతూ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని ధర్మరావుపేట, కొత్తూరు, తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీలను ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, నాయకులు ఐలయ్య, సదర్‌లాల్, బాలు, పూర్ణచందర్, ఆబోతు అశోక్, బూస అశోక్, సామెల్, వెంకటేశ్వర్లు, సోమయ్య పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రవీందర్‌రావు

ఖానాపురం : ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు తెలిపారు. మండలంలోని అశోక్‌నగర్, అయోధ్యనగర్‌ల్లో సొసైటీ, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన పంట ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి సరైన ధర పొందాలని సూచించారు. దళారులకు తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దని చెప్పారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ అచ్యుతం, నాయకులు ముంజాల సాయిలు, బండి వెంకన్న, శ్రీనివాస్, కుదురుపాక రాములు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల వికాసమే ధ్యేయంగా శిక్షణ

నర్సంపేట : విద్యార్థుల వికాసమే ధ్యేయంగా వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్టు బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి తెలిపారు. బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో 1 నుంచి 9వ తరగతి వరకు చదువుతన్న విద్యార్థులకు ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవి సెలవుల్లో విద్యార్థులను సెల్‌ఫోన్‌కి దూరంగా ఉంచుతూ వారి మానసిక, శారీరక ఉన్నతి కోసం యోగా, కరాటే, తదితర అంశాల్లో శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. డాక్టర్ వనజ మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, మానసిక అభివృద్ధికి భగవద్గీత బోధన దోహదపడుతుందని చెప్పారు. తొలుత యోగా, కరాటే, డాన్స్, అబాకస్, గేమ్స్, చెస్, క్యారమ్స్, క్రికెట్ తదితర అంశాల్లో శిక్షణ ఇచ్చారు. భగవద్గీతను బోధించారు.

దానం చేసిన భూమిని కాపాడాలి



మాట్లాడుతున్న ప్రణయ్‌దీప్, నాయకులు

నర్సంపేట : పట్టణానికి చెందిన దొడ్డ మోహన్‌రావు ప్రభుత్వానికి దానం చేసిన 13వ వార్డు పరిధిలోని గాంధీనగర్‌లోని అతడి ఇంటి భూమిని కబ్జా నుంచి కాపాడాలని దళిత ప్రజాసంఘాల నాయకుడు కల్లెపల్లి ప్రణయ్‌దీప్, పూలే వారసుల రాజ్యం అధ్యక్షుడు, బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మోహన్‌రావు దానం చేసిన భవనాన్ని సోమవారం వారు సందర్శించి మాట్లాడారు. ఐదేళ్ల క్రితం మోహన్‌రావు నీటి పారుదల శాఖ కార్యాలయం కోసం ప్రభుత్వానికి ఇచ్చిన భవనం శిథిలావస్థలో ఉండగా కొందరు ప్రైవేట్ వ్యక్తులు కబ్జాకు యత్నిస్తున్నారని తెలిపారు. భవనానికి సంబంధించిన కిటికీలు, దర్వాజలు, తలుపులు, తదితర ఫర్నీచర్‌ను చోరీ చేశారని చెప్పారు. సదరు వ్యక్తులపై చర్యలు తీసుకొని భవనాన్ని ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంఘాల ప్రతినిధి, జనతా యూత్ అధ్యక్షుడు శ్రీరామోజు మురళి, ఆజాద్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పాక ప్రవీణ్‌కుమార్, నాయకులు కందగట్ల శివ, గట్టు నాగరాజు, సంతోశ్, అంకాల సాగర్ తదితరులు పాల్గొన్నారు.


సేవారత్న అవార్డుకు కృష్ణప్రసాద్ ఎంపిక



రాధాకృష్ణ నుంచి ఆహ్వాన పత్రాన్ని అందుకుంటున్న కృష్ణప్రసాద్

నర్సంపేట : సేవారత్న నేషనల్ అవార్డు–2024కు తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, నర్సంపేట ట్రెజరరీ కార్యాలయ సీనియర్ ఆడిటర్ కృష్ణప్రసాద్ ఎంపికయ్యారు. ఈ మేరకు అవార్డు సెలెక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్, బీఎస్‌పీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ అవార్డు అవార్డు ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్‌లోని జాతీయ కార్యాలయంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సాహిత్యాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం ఏటా ప్రజాఉద్యమకారులకు, సంఘ సేవకులు, రచయితలు, కవులు, స్వచ్ఛంద సంస్థలకు అవార్డు అందజేస్తున్నట్టు తెలిపారు. జూన్ 10న మహారాష్ట్రలోని పూణెలో బహుజన రచయితల 4వ వెస్టర్న్ ఇండియా కన్వరెన్స్ నిర్వహించనున్న క్రమంలో అవార్డు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎం.గౌతమ్, రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు, అవార్డు సెలక్షన్ కమిటీ సభ్యుడు తాటికంటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అన్ని వర్గాల సంక్షేమం



సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి

పర్వతగిరి : బీజేపీతోనే ప్రజాసంక్షేమం సాధ్యమని ఆ పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మండల ఇన్‌చార్జ్ మల్లాది తిరుపతిరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అధ్యక్షతన బూత్ కమిటీ అధ్యక్షులతో సోమవారం నిర్వహించిన సమావేశంలో తిరుపతిరెడ్డి మాట్లాడారు. ప్రతీ బూత్‌లోనూ 370కి తగ్గకుండా ఓట్లు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. పార్టీ తరఫున బరిలో నిలచిన ఆరూరి రమేశ్ గెలుపు కోసం కార్యకర్తలు పాటుపడాలని కోరారు. సమావేశంలో నాయకులు ఏకాంతంగౌడ్, రంగు కుమార్, వినోద్‌కుమార్, బొట్ల మధు, సంతోశ్, భోగ సుధాకర్, ఆడెపు ప్రభాకర్, తాటికాయల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలి

దామెర : వివాదంలో ఉన్న వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్‌ను వెంటనే రద్దు చేయాలని బాధిత రైతు అధికారులను వేడుకున్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మండలంలోని వెంకటాపూర్‌లో సర్వే నంబర్ 80/అ/3/1లో 21 గుంటల భూమి పార్టిషన్ విషయమై ఎర్రబెల్లి శైలజ గతంలో కోర్టును ఆశ్రయించింది. కాగా ఆ భూమి ఎవరూ అమ్మకూడదూ, కొనకూడదని కోర్టు ఆదేశించినట్లు బాధితురాలు తెలిపారు. ఈ విషయం గతంలో తహసీల్దార్ కార్యాయంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఆమె పేర్కొన్నారు. అయినప్పటికీ మార్చి 26న ఆకుల శృతి, మంతెల సాయి సృజన్‌కు రిజిస్ట్రేషన్ అయినట్లు ఆమె ఆరోపించింది. అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దుచేసి పాసుబుక్కు నిలిపివేయాలని డిమాండ్ చేసింది. అక్రమ రిజిస్ట్రేషన్‌కు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను వేడుకుంది.

గీత కార్మికుడికి ఆర్థికసాయం



చెన్నారావుపేట : మండలంలోని ఎల్లాయగూడెంకు చెందిన గీత కార్మికుడు వేముల ఎల్లాగౌడ్ ఇటీవల తాటిచెట్టుపై నుంచి పడి గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆయనకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం రూ.3 వేల సాయం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బొడ బద్దునాయక్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎదురబోయిన సాంబయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు కందకట్ల రాజారాం, నాయకులు రామలింగం, మనోజ్‌కుమార్, ప్రమోద్, కుమారస్వామి పాల్గొన్నారు.